## సార్ విశేష ప్రయత్నశీలురు:

2004 సంవత్సరంలో సాయి సుబ్రహ్మణ్యం మద్రాసు IITలో P.hD చేరినప్పుడు అరుగుదల సరిగా ఉండేది కాదు. ఆ అనారోగ్యం అతని చాపల్యాల వలన వచ్చింది అని మందు తీసుకునేవాడు కాదు. శరీరాన్ని శ్రద్ధ పెట్టి ఆరోగ్యంగా చేసుకోవాలనే ఆలోచనల కంటే ఆ వ్యామోహాలు పోవాలి అని ఆరాటం ఎక్కువగా సాయికి ఉండేది. శ్రీ సార్ ఆ సమయంలో జ్ఞానేశ్వరి భగవత్ గీత చదివి అందులో విశేష ప్రయత్న శీలుడైన శిష్యుడి లక్షణం చెప్పి అంటే ఏమిటి ? అని అడిగారు. సాయి ఏదో చెబితే దానికి శ్రీ సార్ "మన ఆరోగ్యానికి ఏమి తింటే ఎలా వుంది, ఏమి తింటే బాగా అరిగి పని బాగా చేయగలుగుతున్నాము. మోషన్ అయ్యి హుషారుగా ఉండగలుగుతున్నాము అనేవి గుర్తుపెట్టి రోజూ వ్రాసుకొని అలా ఆహరం తీసుకోవాలి" అని చెప్పారు. అలా శరీరం పట్ల తగిన శ్రద్ధ తీసుకునే పాఠం నేర్పడమే కాక అతని అమ్మగారు తోడుగా ఉండేటట్లు చేశారు. సార్ అతని అమ్మగారికి అవసరమైనవి చెబుతూ అతని ఆహారంలో మార్పు చేస్తూనే సాయికి కూడా శరీరం గురించి జాగ్రత్త తీసుకునే శ్రద్ధ కల్పించారు.

గొలగమూడి వెళ్ళిన దగ్గర నుండి అతని ఆరోగ్యం –అరుగుదల కుదుట పడ్డాయి. అప్పుడు సార్ చెప్పిన విధంగా ప్రదక్షిణలు చేస్తుండేవాడు. అప్పటి వరకు స్వీట్ పదార్ధాలు తినకూడదు అని అతను పెట్టుకున్న నియమం ఉండేది. సార్ తో సాయి రెండు, మూడు సార్లు “స్వీట్షాప్స్ లో చూస్తుంటే స్వీట్లు తినాలి అనిపిస్తోంది” అని చెపితే శ్రీ సార్ "తినాలి అనిపించటం–తినటం ఒక్కటే. తిను" అన్నారు. అది మొదలు సాయి బయట స్వీట్లు తినటం మొదలుపెట్టాడు. సాకు దొరికినప్పుడు ఏది తినాలనిపిస్తే అప్పుడు అది తినేవాడు. ఆ స్పెల్ లో 2003 లో బెంగళూరు అతనొక్కడనే వెళ్ళవలసి వచ్చింది. అప్పుడు స్వీట్ షాప్ కు వెళ్ళడం, అదే పనిగా స్వీట్లు తినటం, అలానే మెస్ లో స్వీట్ లు తినటం ఇదీ సాయి ముఖ్య పనిగా ఉండేది. ఆ పని అనంతరం గొలగమూడి వచ్చాక అతిగా తిన్నందుకు విపరీతమయిన బాధ పడ్డాడు. శ్రీ సార్ ముందర బాధ పడుతుంటే సార్ సాయి తొడపై ఒక్క తట్టు తట్టి “నువ్వు తప్పు చేయకుండా ఉండగలవా? తప్పు చేయగలవా ? స్వామి యే అలా చేయించారు. ఆయనే మనను తప్పు చేయకుండా చేయగలరు. మనం చేయవలసిందల్లా శరణాగతి” అన్నారు. శ్రీ సార్ వాక్కు, స్పర్శతో అతని బాధ అంతా, ఒక్క రవ్వంత కూడా లేకుండా పోయింది. బయట స్వీట్ తినాలనే కోరిక స్వీట్లు అతిగా తినటం కూడా అతని ప్రమేయం లేకనే సార్ మార్పు చేసారు.

తరువాత స్వామి చీటిని అనుసరించి మద్రాసులో PhD లో జాయిన్ అయాక సాయి శ్రీ సార్ తెచ్చిన మార్పుకు వండుకునే తినే వాడు. కానీ ఒక క్రమం ఉండేది కాదు. శ్రీ సార్ సందేశం మేరకు క్వార్టర్స్ అడగటం, అతని అమ్మగారు అతనికి వండి పెడుతూ ఉండటం జరిగింది. అతని అమ్మ గారు వండినదే అప్పుడప్పుడు క్రమం లేకుండా తినటం ఉండేది. అప్పుడప్పుడు అతి, మరొకప్పుడు మితి ఇలా. వారం వారం గోలగముడి వచ్చినప్పుడు శ్రీ సార్ ఆ వారం లో అతిగా తింటే మితాన్ని, మరీ మితి గా తింటే పెంచే విధంగా సార్ కు ఆపాదిమ్ముకొని చెప్పేవారు. స్వామి తిననివ్వట్లేదు, లేదా ఎంత తిన్నా స్వామి ఏమి అనట్లేదు అలా సార్ కు అన్వమ్ముకొని. సాయి శ్రీ సార్ సూచన ప్రకారం ఆచరించే ప్రయతం చేస్తుంటే సార్ దివ్య శక్తీ తో నడిపించే వారు, శరీర తత్వాన్ని కూడా శ్రీ సార్ ఆ వారంలో ఇచ్చిన సూచనకు అనుగుణంగా మలచేవారు.

ఆహరం తీసుకునే విధం క్రమబద్ధం చేయటం: సాయి వాళ్ళ అమ్మ గారు వండినదే కాక ఎప్పుడైనా బయటవి తినటం, క్రమం లేకుండా తినటం సాయికి ఇంకా ఉండేది. బయటవి, క్రమం లేక తింటుంటే సాయి ఆరోగ్యం, ఆలోచనలలో వచ్చే మార్పులు తెలిపే సందర్భాలు శ్రీ సార్, సాయి గొలగమూడి వచ్చినప్పుడు కల్పించే వారు. అతనికి తెలిసేలా చేసి హెచ్చరిస్తూ అవికూడా సరిచేసారు. సార్ వద్దకు /పనికి

